విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 3, జూన్ 2025

సూపర్ సిక్స్ హామీలు నేటికీ అమలు కాలేదు..

ఇంటి స్థలాలపై పేదలను నమ్మించి మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం విరుచుకుపడ్డ జాఫర్, మల్లికార్జున

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రాష్ట్రంలోని పేదరికాన్ని రూపురేఖలు మార్చేందుకు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి రైతాంగాన్ని, పేదలను ఆదుకుంటామని గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, నగర, మున్సిపాలిటీలలో రెండు సెంట్ల స్థలముతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇస్తామన్న వాగ్దానాన్ని కూటమి ప్రభుత్వం ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. సోమవారం నగర, రూరల్ మండల కార్యాలయాల ఎదుట నగర సిపిఐ కార్యదర్శి ఎన్. శ్రీరాములు, రూరల్ మండల సిపిఐ ఎం. రమేష్‌ల అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి జాఫర్, మాట్లాడుతూ పోలవరం, రాష్ట్ర రాజధాని అమరావతి ఈ రెండు అభివృద్ధి తప్పా పేదలను, రైతులను విస్మరించిందని ఆరోపించారు. పేదలు ఇంటిని నిర్మించుకోవాలంటే పెద్ద సవాలుగా మారిందన్నారు. రాష్ట్ర కాబినెట్‌లో తీర్మానం చేసిన వాటికే దిక్కు లేదన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖలను మంత్రి అనగాని సత్యప్రసాద్ ఇచ్చిన హామీ మేరకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండు చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు రైతు సుఖీభవ పథకం కింద రూ. 20వేలు పెట్టుబడి సాయం, ఉచిత విద్యుత్ 24 గంటల పాటు సరఫరా చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలం చెందిందని రైతాంగ పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం కింద రూ.15 వేలు తక్షణమే మంజూరు చేయాలన్నారు. మహిళల ఓటు బ్యాంకు ను వాడుకోవడం కోసమే ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశం, నిరుద్యోగ భృతి, యుతకు ఉద్యోగాలు ఇంకా అనేక వాగ్దానాలకు కూటమి ప్రభుత్వము నుండి స్పందన లేకపోవడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, పద్మావతి, రమణయ్య, వై.ఎల్.రామాంజనేయులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్, నగర సిపిఐ సహాయ కార్యదర్శి అల్లీపూర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, నగర కార్యవర్గ సభ్యులు ఎల్లుట్ల నారాయణస్వామి, ఈశ్వరయ్య, రామయ్య, సుందర్రాజు, జయలక్ష్మి, చాంద్ బాషా, ప్రసాద్, శ్రీనివాస్, జానకి,రైతు సంఘం నాయకులు వన్నారెడ్డి, రూరల్ మండల కార్యవర్గ సభ్యులు రాము, దనుంజయ నగర రూరల్ మండల నాయకులు ప్రజా సంఘాల నాయకులు ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు..

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం: కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి డిమాండ్ చేశారు. సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పాలెం నారాయణ స్వామి మాట్లాడుతూ హామీలను అమలు చేయడానికి ప్రభుత్వం దగ్గర ఖజానా లేదని చెప్పడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. పట్టణంలో నివాసముంటున్న పేదలకు 2 సెంట్లు, గ్రామాల్లో నివాసముంటున్న పేదలకు 3 సెంట్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల ఆర్థిక సహాయం కల్పిస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం కింద బడికి వెళ్లే ప్రతి పిల్లవాడికి రూ 15000 ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని కోరారు. మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారని నిలదీశారు. తాసిల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందజేశారు. సింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణ స్వామి, బుక్కరాయ సముద్రం మండల కార్యదర్శి కే.మర్రిస్వామి, రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ, మండల సహాయ కార్యదర్శులు శ్రీనివాసరావు, చిన్న తిరుపతయ్య, చేతి వృత్తి దారుల సమైక్య నాయకులు హరికృష్ణ, మండల కార్యవర్గ సభ్యులు, డిహెచ్‌పిఎస్ నాయకులు రామాంజనేయులు, వ్యకాసం నాయకులు శ్రీనివాసులు, బి.నాగేంద్ర, సుభహాన్ పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలి

విశాలాంధ్ర-యాడికి : అర్హులైన నిరు పేదలందరికీ ఇంటి పట్టాలిచ్చి ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండు చేస్తూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సిపిఐ తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికు అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, మండల చేనేత కార్యదర్శి బందారు రాఘవ, సిపిఐ సీనియర్ నాయకులు గరిడి శివన్న తాడపత్రి మండల కార్యదర్శి నాగ రంగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయిరెడ్డి, ప్రబోధారెడ్డి పాల్గొన్నారు.

హామీలు తక్షణమే అమలు చేయాలి

విశాలాంధ్ర-రాయదుర్గం : ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన పథకాలను వెంటనే ప్రభుత్వం మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప సిపిఐ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సంజీవప్ప మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం సెంటు పట్టణంలోనూ, ఒకటిన్నర సెంటు గ్రామాల్లోనూ పేదలకు ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేశారని, అతి తక్కువ నిధులు ఇవ్వడంతో ఇంటి నిర్మాణాలు పునాదులకే పరిమితం అయ్యా యన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. అమ్మకు వందనము, రైతులకు అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు భరోసా,ప్రతి మహిళకు నెలకు రూ.1500లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగ భృతి హామీ అమలు చేయలేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్యక్రమంలో సిపిఐ కార్యకర్తలు ఫారూఖ్,పీర, గంగాధర్, వెంకటేశులు వడ్డే హనుమంతు, ఎల్లప్ప పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చాలి

విశాలాంధ్ర-యాడికి(పెద్దవడుగూరు) : ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకాలు అర్హులైన నిరు పేదలందరికీ ఇంటి పట్టాలిచ్చి ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం పెద్దవడుగూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ సీనియర్ నాయకులు ఎద్దుల సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు పెరగడం వల్ల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నారాయణ, తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు, ఓబిరెడ్డి, ఆదినారాయణ యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు రంగనాయకులు,సుధాకర్ గౌడ్, రామయ్య మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-అనంతపురంబ్యూరో: ఆత్మకూరు మండల వ్యాప్తంగా గ్రామాల్లో చాలామంది నిరు పేదలు ఇంటి స్థలాలు లేక ఒక్కో ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఇరుకు గదులలో ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం జీవించడానికి అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి రూ.5 లక్షల, కంకర, సిమెంట్, ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని సిపిఐ మండల కార్యదర్శి నేలపాల రామకృష్ణ సహాయ కార్యదర్శి శివ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ ఆర్జీలను నమోదుచేసి అర్హులందరికీ అందించాలని చేశారు. సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే పేదప్రజలకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, లలితమ్మ, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామాంజనేయులు, గోపాల్ నాయక్, నాగరాజు నాయక్, సీపీఐ మండల నాయకులు రాముడు, ముత్యాలన్న, నరసింహులు, మల్లికార్జున పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలి

విశాలాంధ్ర-నార్పల: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నిలుపుకోవాలని నార్పల తహసిల్దార్‌కు సిపిఐ మండల కార్యదర్శి సాకే.గంగాధర్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చెప్పిన వాగ్దానాలలో పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ప్రభుత్వం స్థలం ఇచ్చి తక్షణమే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు నాగరాజు నారాయణప్ప, రాజు, ఉమా పతి. సుందరమ్మ అనిత, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర-కూడేరు : అర్హులైన పేదలందరికీ ఇంటి

పట్టాలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, సోమవారం సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగాఎమ్మార్వో కార్యాలయం.వద్ద ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాల పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపిందని, వెంటనే నెరవేర్చాలని కోరారు. టిడ్కో ఇంటి కోసం రూ.25 వేల నుంచి లక్ష రూపాయల వరకు డిపాజిట్ చేశారన్నారు. పింఛన్ రూ.4000 ఇస్తూ చాలామందికి కోత పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జై వ్య.కా.సం జిల్లా కమిటీ సభ్యుల పేరు సంగప్ప. సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు రమణ సీనియర్ నాయకులు. శ్రీరాములు రమణప్ప, మండల సహాయ కార్యదర్శి మలరాయుడు, కూడేరు శాఖ కార్యదర్శి ధనరాజ్, పాల్గొన్నారు

ఇంటి స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-శింగనమల : పుట్లూరు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను నిలుపుకోవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో ఒకటైన పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ప్రభుత్వం ద్వారా స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజు, ఓబుళ పతిబాలు, శివ, దావీద్, నడిపి నారాయణ, నారాయణ, దేవ రాజు, రాంబాబు, రవితేజ, బాల ఓబులేసు పాల్గొన్నారు. సిపిఐ శింగనమల మండల సమితి ఆధ్వర్యంలో శింగనమల తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ మండల కార్యదర్శి మధుయాదవ్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించాలని డిమాండ్ చేశారు.

కణేకల్ మండల కేంద్రంలో..

ఉరవకొండ మండల కేంద్రంలో..

పామిడి మండల కేంద్రంలో..

గుంతకల్లు మండల కేంద్రంలో..

తాడిపత్రి మండల కేంద్రంలో..

బదిలీల్లో అసంబద్ధాలను తొలగించండి...

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం: అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియలో పాయింట్ల కేటాయింపు అసంబద్ధాలను తొలగించాలని డీఈఓ ఎం. ప్రసాద్ బాబుకుకి సోమవారం ఎస్ టి యు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్. రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజనేయులు మాట్లాడుతూ బదిలీలు సందర్భంగా పాయింట్ల కేటాయింపులో రి అపోర్షన్ ఉపాధ్యాయులకు తప్పనిసరి బదిలీ ఉపాధ్యాయులకు మధ్య వ్యత్యాసం ఉందని తెలిపారు. రిఅపోర్షన్ గురైన ఉపాధ్యాయులు పాత స్టేషన్ లో ఎనిమిది సంవత్సరాలు పనిచేయకపోయినా వారికి జిల్లా ప్రకారము వర్తించక పోయినా స్పౌస్ పాయింట్లు కేటాయిస్తు న్నారు. ఇది తప్పు అని తెలిసినా చేయటాన్ని జిల్లా ఎస్ టి యు తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. 2017 బదిలీ ఉపాధ్యాయులకు తప్పనిసరి రీ బదిలీల కింద చూపిస్తున్నారు. కానీ పాయింట్ల కేటాయింపులు మాత్రం 8 సంవత్సరాల పాయింట్లు 24 ఇవ్వకుండా పనిచేసిన కాలానికి డెసిమల్ రూపంలో పాయింట్లు ఇవ్వడం వలన ఆ ఉపాధ్యాయులు బదిలీల సీనియారిటీలో వెనుకబడి ఉన్నారని ఇది అన్యాయమన్నారు. రిఅపోర్షన్ ఉపాధ్యాయులకు ఓల్డ్ స్టేషన్ పాయింట్లు కూడా వారు పనిచేసిన కాలానికి పాయింట్లు డెసిమల్ రూపంలోనే కేటాయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్, జిల్లా నాయకులు వి.రాజశేఖర్, జి.మల్లిఖార్జున, సురేష్ కుమార్, కె.నారాయణ స్వామి, కాశీ విశ్వనాథ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా గుత్తికోటలో యోగాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-గుత్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కలెక్టర్ వినోద్‌కుమార్ అధ్యక్షతన సోమవారం గుత్తి కోటలో యోగాంధ్ర కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు గుత్తి కోటకు చేరుకున్న కలెక్టర్‌కు ఘనంగా స్వాగతం పలికిన జిల్లా అధికారులు, గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు, గుత్తి కోట ప్రజలు. ఉదయం 7.30 గంటలకు గుత్తి కోటను ట్రెక్కింగ్ చేస్తూ కోట లోని సైనిక కవాతు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమానికి కలెక్టర్. 8 గంటలకు జ్యోతి ప్రజ్వలన చేసి యోగ కార్యక్రమం ప్రారంభించారు. యోగ గురువులు అందరితో యోగాసనలు వేయించి, యోగ వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గుత్తి కోటలో ఇలా గుత్తి కోట అభిమానులు మధ్య ఇలా యోగ చేయడం చాలా అనుభూతిని పొందినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం విజవంతమయిందని, ఈ సందర్భంగా కలెక్టర్ వచ్చే జనవరిలో గుత్తి కోట ఉత్సవాలు జరపాలని, అందుకు దాదాపు రూ.50 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుత్తి కోట ప్రజలు కలెక్టర్‌ను హర్షధ్వానాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గుత్తి మునిసిపల్ కమిషనర్ జబ్బార్ మియాను, గుత్తి కోట సంరక్షణ సమితి విజయభాస్కర్ చౌదరిని, యోగ మాస్టర్ కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ, జిల్లా పర్యాటక అధికారి జయకుమార్ బాబు, గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, గుత్తి మండల తహసీల్దార్ ఓబులేసు, ఎంపీడీఓ ప్రభాకర్, విద్యాధికారి రవి నాయక్, రెవిన్యూ అధికారులు, మునిసిపల్ అధికారులు, టూరిజం అధికారులు, పురావస్తు సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టు నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం హెచ్‌ఎంటీవీ ఛానల్ రిపోర్టర్ నాగరాజు మే 25వ తేదీన ఉరవకొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ మేరకు నాగరాజు కుటుంబానికి ఉరవకొండ జర్నలిస్టుల అసోసియేషన్ రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం మండలంలోని బూదగవి గ్రామంలో యూనియన్ నాయకులు అందజేశారు. అలాగే ఉరవకొండ ఎస్సై జనార్ధన్ నాయుడు రూ.10 వేలు, అర్బన్ సిఐ మహానంది రూ.5 వేలు, నాగరాజు సన్నిహితులు మరొకరు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

4వ తేదీన అనంతపురం-బెంగళూరు రైలు ప్రారంభం

విశాలాంధ్ర-అనంతపురం : అనంతపురం ప్రజల చిరకాల కోరిక అనంతపురం - బెంగళూరు రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నిరంతరం చేసిన కృషికి ఫలితంగా సాధ్యమైంది. ఈ నూతన రైలు సేవను జూన్ 4, 2025 బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు ఎంపీ చేతుల మీదుగా రైల్వేస్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ రైలు అనంతపురం నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది.

ఈ రైలు అనుమతులు మంజూరు చేయడంలో సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి,వి. సొమ్మన్నకి, దక్షిణ మధ్య, దక్షిణ పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌లకు ఎంపీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. 50 రూపాయల టికెట్ ధరతో బెంగుళూరుకు చేరుకోవచ్చు. చిరు ఉద్యోగులకు, ఉద్యోగ అన్వేషణలో వున్న నిరుద్యోగులకు, మెరుగైన వైద్యం కోసం బెంగుళూరులోని ఆసుపత్రికి వెళ్లి రావటానికి ఈ రైలు ఎంతో సౌకర్యంగా వుంటుంది.

నార్పల ఎంపీడీఓగా మమతాదేవి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-నార్పల: నార్పల మండల నూతన ఎంపీడీఓగా మమతాదేవి సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు.గతంలో తనకల్లు మండలంలో ఎంపీడీఓగా పనిచేసిన ఆమె,బదిలీపై నార్పలకు చేరుకున్నారు.బాధ్యతలు చేపట్టిన అనంతరం మమతాదేవి మాట్లాడుతూ, “మండల ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రథమ లక్ష్యం.ఎల్లవేళలా శక్తివంచన లేకుండా పని చేస్తాను” అని తెలిపారు. అనంతరం మండలంలో అమలవుతున్న ఉపాధి హామీ పనులపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కామ్రేడ్ మస్తానమ్మకు అశ్రునివాళి

విశాలాంధ్ర-గుంతకల్లు : సీపీఐ సీనియర్ నాయకులు కీర్తిశేషులు కామ్రేడ్ దాసరి తిమ్మయ్య సతీమణి దాసరి మస్తానమ్మ (82) సీపీఐ దోనుముక్కల శాఖ కార్యదర్శి ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు దాసరి శ్రీనివాసులు తల్లి ఆదివారం రాత్రి అనారోగ్య కారణం వల్ల స్వర్గస్తురాలైన విషయం తెలియగానే ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు .సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి.గోవింద్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కామ్రేడ్ డి.జగదీష్ మాట్లాడుతూ కీర్తిశేషులు కామ్రేడ్ దాసరి తిమ్మయ్య గారి చేసిన సేవలు సిపిఐ పార్టీలో అమోఘమని పేదల ఎదుర్కొంటున్న సమస్యల్లపట్ల నిరంతరం కృషి చేసిన వ్యక్తి ఏసీఎస్ మిల్లులో కార్మిక నాయకుడిగా ఉద్యమాలు చేసిన వ్యక్తి సిపిఐ పార్టీ నిర్ణయాలను గౌరవిస్తూ సిద్ధాంతాలకు క్రమశిక్షణ కలిగిన మారుపేరు ఉన్న వ్యక్తి కామ్రేడ్ దాసరి తిమ్మయ్య సతీమణి స్వర్గస్తురాలైన విషయం తెలియగానే చాలా బాధ కలిగించిందని తెలిపాడు

చెరగని చిరునవ్వుతో మమ్మల్ని అందరినీ ఎల్లప్పుడూ ఆత్మీయతతో పలకరిస్తూ ఆప్యాయత అనురాగాలతో మంచి తనానికి మారుపేరుగా నిలిచి.. వీరి కుటుంబ సభ్యులంతా కమ్యూనిస్టు పార్టీల్లో అలుపెరగని పోరాటాలలో చెరగని చిరునవ్వుతో నినాదిస్తూ, నలుగురికి ఆదర్శవంతురా లుగా అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన కామ్రేడ్ మస్తానమ్మ గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వీరి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ సిపిఐ అండగా ఉంటుందని తెలియపరచడమైనది.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-గుత్తి: స్థానిక వసుధ ఫంక్షన్ హాల్ లో సోమవారం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సమస్యలను కలెక్టర్ వినోద్ కుమార్ కి వివరించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, డీఆర్ఓ ఏ.మాలోల, గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఓబులేసు, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, మండల విద్యాధికారి రవి నాయక్, రెవిన్యూ సిబ్బంది, జిల్లా పలు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం పోస్టర్ల విడుదల

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం కేఎం ఫంక్షన్ హాల్‌లో సోమవారం వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామి రెడ్డి, వైసీపీ పార్లమెంటు పరిశీలకుడు నరేష్ రెడ్డి,గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరాం రెడ్డి వైసీపీ నాయకులు జూన్ 4 న నిర్వహించే వెన్నుపోటు దినం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వన్నూర్ బి, ఎంపీపీ విశాలాక్షి, మున్సిపల్ వైస్ చైర్మన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బిందె వరలక్ష్మి, గుత్తి పట్టణ మండల కన్వీనర్లు మధుసూదన్ రెడ్డి, గంగరాజు పాల్గొన్నారు.

రైతులతో వడ్డీ మాత్రమే కట్టించుకొని రుణాలు రెన్యువల్ చేయాలి

విశాలాంధ్ర-కూడేరు : రైతులతో రుణాలకు వడ్డీ మాత్రమే కట్టించుకుని. రెన్యువల్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి కోరారు. సోమవారం సిపిఐ నాయకులు కూడేరులోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. మేనేజర్‌తో కలిసి చర్చించారు. కేశవరెడ్డి మాట్లాడుతూ నాలుగైదు సంవత్సరాలుగా సకాలంలో వర్షాలు పడకపోవడంతో. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని. రైతులందరికీ. వడ్డీ మాత్రమే కట్టించుకుని రుణాలు రెన్యువల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జే.మల్లికార్జున. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెరుగుసంగప్ప. సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు రమణ. సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు రమణప్ప తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అనంతపురం బ్యూరో : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతగృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిసి వెల్ఫేర్ సూపరెంటెంట్ నాగరత్నమ్మ కు ఏఐఎస్ఎఫ్ వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మంజునాథ్ , ఉమా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసత గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శిథిలా వ్యవస్థలో ఉన్న హాస్టల్ భవనాల స్థానం లో నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సకాలంలో ట్రంకు పెట్టలు, పుస్తకాలు ,దుస్తులు ,దోమతెరలు అందజేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి నాని ,నగర సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు తరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-గుంతకల్లు: సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ డిమాండ్ చేశారు., అనంతరం గుత్తి పట్టణంలో వసుధ ఫంక్షన్ హాల్లో గ్రీవెన్స్ లో అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అఖిల సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు తాగునీటి సదుపాయం గదులలో లైట్లు ఫ్యాన్లు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అందించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి శివమణి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కిరణ్ కుమార్, మహేంద్ర, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 3, జూన్ 2025

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు భాగంగా జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నేటి నుంచి విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న తరుణంలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈరోజు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో కదిరి ఆర్డీఓ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శేషం మహేంద్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా విద్యార్థులకు తాగునీటి సదుపాయం గదులలో లైట్లు ఫ్యాన్లు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు విద్యార్థులకు ట్రంకు పెట్టెలు పుస్తకాలు బట్టలు, దుప్పట్లు మరియు దోమతెరలు సకాలంలో అందించాలని గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ ,అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికై పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కదిరి నియోజవర్గ కార్యదర్శి గణేష్, కిరణ్, మల్లికార్జున, సాయి ప్రదీప్ వంశి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-హిందూపురం : ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి సోమవారం మండల తాసిల్దార్ వెంకటేశులుకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ, 2025-2026 విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, విద్యార్థులకు సకాలంలో ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, పుస్తకాలు, బట్టలు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: రాష్ట్రంలో సోమవారం నుండి విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్నందున మండలంలో ఉన్న ఎన్‌పి కుంట, గూటిబైలు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ దేవేంద్ర నాయక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని,అదేవిధంగా విద్యార్థులకు తాగునీటి సదుపాయం, గదిలో లైట్లు, ఫ్యాన్లు, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరుతున్నామన్నారు. విద్యార్థులకు ట్రంకు పెట్టెలు,పుస్తకాలు,ఏకరూప దుస్తులు, సకాలంలో అందించాలని, గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న మిస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హాస్టల్ లో ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికై పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కిషోర్, సాయి, గణేష్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు తక్షణమే ఇంటి స్థలాలివ్వాలి

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్సన్ బాబు

విశాలాంధ్ర-ధర్మవరం : ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇవ్వాలని గృహ నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇస్తామని చెప్పిన హామీని అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్సన్ బాబు, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి మూసుగు మధు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. పేదల సొంతింటి కల నెరవేర్చాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం పట్టణ, గ్రామాల్లో ఒకటిన్నర సెంటు 1,80,000 గృహ నిర్మాణం కోసం ఇచ్చినవి ఎందుకు సరిపోలేదన్నారు. గృహ నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇచ్చి ప్రభుత్వమే పక్క ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎర్రం శెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు, గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, చేనేత కార్మిక గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, చెన్నంపల్లి శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, వ్యకాసం మండల కార్యదర్శి భూషణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులు రామకృష్ణ, రామ సుబ్బయ్య, చిన్న, జనార్దన్, పీరా,మహిళా సమాఖ్య నాయకురాలు లింగమ్మ ఈరమ్మ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలి

విశాలాంధ్ర - హిందూపురం : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు స్థలాన్ని కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెల్లించాలని, గత సంవత్సరం గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని, రూరల్ పరిధిలోని కరికెర పొలం 65 -2బి 2 సర్వేనెంబర్ నందు, మూడు ఎకరాల 68 సెంట్లు విస్తీర్ణం, పట్టణంలోని సిపిఐ కాలనీ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో సర్వేనెంబర్ 441 -1ఎ నందు ఎకరా 47 సెంట్లు స్థలంలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు మంజూరు చేయాలని, సిపిఐ కార్యదర్శి కంశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల తాసిల్దార్ జి.వెంకటేష్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు డి.బాబు, మారుతి రెడ్డి, చలపతి, నరసింహమూర్తి, జబివుల్లా, సిపిఐ సమితి సభ్యులు చాంద్ బాషా, లింగప్ప, శ్రీనివాసులు, నౌషాద్, జియా, అల్లా బకాష్, నాగేంద్ర, సురేష్, శివ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలి

విశాలాంధ్ర-కనగానపల్లి: అధికారంలోకి రాకముందు ప్రభుత్వము ఇచ్చిన ఆరు పథకాల అమలు చేసి ప్రజలకు న్యాయం జరిగే విధంగా చేస్తా మని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేసినా అధికార పార్టీ ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన పథకాలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహదేవ్ సోమవారం మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం కింద అందించి ఇల్లు నిర్మించాలని కోరుతూ అదేవిధంగా రైతులకు ఎరువులు 90% సబ్సిడీతో మంజూరు చేయాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బెల్లమహదేవ్, కనగానపల్లి రైతు సంఘం గౌరవ అధ్యక్షులు జింకల బడ మాదన్న, కనగానపల్లి రైతు సంఘం అధ్యక్షులు అంకే ఆదినారాయణ, కార్యదర్శి పసల నాగరాజు, రామగిరి మండల కార్యదర్శి చింతాకు ముత్యాలప్ప. సిపిఐ మండల కార్యదర్శి మొండెం బాలరాజు .ఉపాధి హామీ అధ్యక్ష కార్యదర్శులు రాజన్న ముత్యాలు రవి మల్లికార్జున వడ్ల గోవిందు పాల్గొన్నారు.

నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలి

విశాలాంధ్ర-బత్తలపల్లి: ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాన్ని కేటాయించాలని బత్తలపల్లి సిపిఐ నాయకులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బత్తలపల్లి గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని నిరుపేదలు సొంతింటి కలను నెరవేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండల సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం, గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని పేద ప్రజలు గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, పేదల సొంతింటి కల నెరవేరడం లేదుని సిపిఐ నాయకులు వాపోయారు. కూలి నాలి చేసుకుంటున్న మేము అద్దెలు కట్టలేక, పిల్లల చదువులు, ఫీజులు, కనీస జీవనాధారానికి సరిపడా ఆదాయం లేక చాలా ఇబ్బందులు పడుతున్నాము. దుర్భర జీవితాన్ని గడుపుతున్నాము అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టణ, గ్రామాల్లో ఒకటిన్నర సెంట్ల స్థలం, గృహ నిర్మాణం కోసం రూ. 1,80,000లతో కేవలం పునాదులు వేసుకోవడానికే సరిపోయింది. మాకు గృహ నిర్మాణం పూర్తి కాలేదు, అని మరొక నిరుపేద పేర్కొన్నారు. బత్తలపల్లి తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బండల వెంకటేష్, దళిత హక్కుల సమితి రామకృష్ణ, సహాయ కార్యదర్శి సత్యమయ్య, సత్యప్ప, జయమ్మ, గంగాధర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

లక్ష్యాలకు అనుగుణంగా అధికారుల పని చేయాలి

జిల్లాలో 4 లక్షల మొక్కలు నాటాలి
కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి : ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి 226 అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్, అభిషేక్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సుమారు 4 లక్షల మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు, బుక్కపట్నం మండలం ప్రధాన కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నందు బస్సులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వివిధ సంక్షేమ పథకాల అమలలో 100 శాతం ప్రజలు సంతృప్తిగా ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వినతలు 226 వచ్చాయని తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలకే ప్రాధాన్యం

విశాలాంధ్ర-ధర్మవరం నియోజకవర్గంలో ప్రారంభమైన రోడ్లు అభివృద్ధి పనులు ప్రజలను దృష్టిలో ఉంచుకొని, మంత్రి, ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ప్రజల అవసరాలకే తాము ప్రాధాన్యత ఇస్తున్నామని నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. పట్టణంలోని 27 వ 28వ వార్డుల్లో నాణ్యతతో రోడ్డు పనులు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అనంతరం మాట్లాడుతూ పనుల నాణ్యతతో సమయపాలనతో పూర్తి అవ్వాలన్నదే మా అభిమతం అని, నిర్లక్ష్యం వద్దన్నారు. బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు లభిస్తోందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వేరుశనగ విత్తనాలకు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని రైతులు . ఖరీఫ్ 2025 కు సంబంధించి వేరుశనగ విత్తనాలు అవసరమైన రైతులు రైతు సేవ కేంద్రాలలో నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు కె-6తో పాటు టిసిజిఎస్ -1694 రకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. 30 కేజీల బరువు గల వేరుశనగ బస్తా పూర్తి ధర 2790 రూపాయలు కాగా సబ్సిడీ 1116 రూపాయలు పోను రైతు 1674 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది అని తెలిపారు. ఒక రైతుకు గరిష్టంగా మూడు బస్తాలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. అర్థ ఎకరా లోపు విస్తీర్ణం గల రైతులకు ఒక బస్తా, ఒక ఎకరా పొలం గల రైతులకు రెండు బస్తాలు, ఒకటిన్నర మరియు అంతకన్నా ఎక్కువ భూమి గల రైతులకు మూడు బస్తాలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. వేరుశనగ కాయలు తీసుకున్న రైతులు తమ పొలంలో విత్తుకొని వినియోగించుకోవలసిందిగా తెలిపారు.

ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్‌లో భోజనం వడ్డించిన మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సోమవారం నాటికి 703 వ రోజు మంత్రి సవితమ్మ అన్న క్యాంటీన్‌లో పేద ప్రజలకు తన స్వహస్తాలతో అన్నం వడ్డించి రుచి సూచి శుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలు బాగుండాలని ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పెద్దలు ఎన్టీ రామారావు చంద్రబాబు నాయుడు నారా లోకేష్ స్ఫూర్తితో 703 రోజులుగా అన్న క్యాంటీన్ నిర్వహించామని ఒక భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. అలాగే గుటురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భిణీలకు ప్రతివారం, రోద్దం మండలం కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం గర్భిణీ స్త్రీలకు భోజన వసతి ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

జర్నలిస్టుల సంక్షేమానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-పెనుకొండ : జిల్లా జర్నలిస్ట్ సంక్షేమానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష రూపాయల విరాళం అందించారు. సోమవారం ఉదయం ఆమె స్వగృహంలో ఇందుకు సంబంధించిన చెక్కును ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సి.పుల్లయ్య పెనుకొండ పాత్రికేయులకు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పేరిట అందజేసిన ఈ చెక్కును అందుకున్న వారిలో జిల్లా అధ్యక్షులతో పాటు స్థానిక పాత్రికేయులు ఆదినారాయణ, ఉదయభాను, హరికృష్ణ, బాబా, మూర్తి తదితరులు ఉన్నారు. గతంలో పుట్టపర్తి లో జరిగిన జర్నలిస్టుల మహాసభలో ప్రకటించిన మేరకు తన మాట నిలబెట్టుకోవడం పట్ల జిల్లా ఏపీయుడబ్ల్యూజే నాయకులతో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మలేరియా అంతం మనతోనే : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్య సాయి: ఆరోగ్య వైద్య శాఖ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించుచున్న మలేరియా మాసోత్సవాల్లో భాగంగా "మలేరియా అంతం మనతోనే "అను నినాదంతో కలెక్టర్ డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఫైరోజా బేగం ఆధ్వర్యంలో సోమవారం గోడ పత్రికలు విడుదల చేశారు. జూన్ 14వ తేదీన నిర్వహించుచున్న ప్రపంచ రక్త దాతల దినోత్సవం లో భాగంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయుచున్న రక్తదాన శిబిరాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు అలాగే టిబి వల్లరబుల్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గోడపత్రికలను కలెక్టర్ చేతులమీదుగా ఆవిష్కరించారు.

బలవంతపు భూ సేకరణ ప్రతిఘటిస్తాం

విశాలాంధ్ర-పెనుకొండ: ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు హరి అధ్యకతన హిందూపురం, లేపాక్షి మండల పరిధిలోని చలివెందాల, రాచపల్లి, మలుగురు, మీనకుంటపల్లి, కొండూరు, వడ్డీపల్లి, తిమ్మాగాని పల్లి, గ్రామాలలో బలవంతపు భూసేకరణ ఆపాలని, స్థానిక ఆర్టీసీ బస్సు స్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి ముందస్తు సమాచారం, గ్రామ సభలు నిర్వహించి 80 శాతం రైతుల ఆమోదం లేకుండా బలవంతపు భూసేకరణ చేయడం అన్యాయం, గతం లో వేల ఎకరాలు పరిగి, హిందూపూర్ ప్రాంతాలలో సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి దశాబ్దాలు గడుస్తున్న పరిశ్రమలు పెట్టలేదు, ఉద్యోగాలు లేవు. రైతులు ఐక్యంగా పోరాడి బలవంతపు భూసేకరణ వ్యతిరేకించాలని చెప్పారు.జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ సుమారు 1118 మంది రైతుల నుండి 2191ఎకరాల భూమిని రైతుల నుండి దేని కోసం, ఎవరి కోసం సేకరిస్తున్నారో చెప్పకుండా, గ్రామసభలలో వివరించకుండా, సంవత్సరానికి మూడు పంటలు పండే భూమిని, దానికి విరుద్ధంగా బలవంతపు భూ సే ఖరణ ద్వారా రైతులకు అన్యాయం జరుగుతుంది.గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని, మరొమారు రైతులకు అన్యాయం జరుగ కుండా,ఇప్పటికైన ప్రభుత్వాలు, అధికారులు కల్పించు కొని బలవంతపు భూసేకరణ ఆపాలని, లేనిచో రైతులను ఐక్యం చేసి పోరాటాలకు సన్నిదాం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరిగిన ధర్నా కార్యక్రమలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మద్దతు ప్రకటించి ప్రసంగించారు.తరువాత ఆర్డీవో ఆనంద్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు సిద్ధారెడ్డి, ఫక్రుద్దీన్, వేమరెడ్డి రైతులు రామలింగారెడ్డి, చిన్నప రెడ్డి పాల్గొన్నారు.

యంత్రాలతో పనిచేయించి నష్టం చేకూర్చారు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని డ్రైనేజీ కాలవల్లో పేరుకుపోయిన షిల్ట్ తీయమంటే, ఏకంగా రోడ్లు కాలువలు వ్యాపార సముదాయాల పునాదులు కూడా తవ్వి వ్యాపారులకు రూ.2 కోట్లు నష్టం తేవడం ఎంతవరకు సమంజసమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. కొన్ని రోజులుగా పట్టణంలో కాలువల పూడికతీతే విషయంలో వ్యాపారానికి దెబ్బతీసే విధంగా పెద్ద గుంతలు తవ్వడం, జేసీబీతో పనులు చేయించడం వల్ల కొన్ని రోజులుగా తమ వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నామన్న విషయాన్ని పరిటాల శ్రీరామ్ దృష్టికి వ్యాపారస్తులు తీసుకొని వెళ్లారు. పరిటాల శ్రీరామ్ పట్టణానికి చేరుకొని మున్సిపల్ అధికారులు చేస్తున్న పనులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు చేపట్టిన ఈ చర్యలకు వ్యాపారులకు కలిగిన నష్టాన్ని ఎవరు బరిస్తారని శ్రీరామ్ అసహనం వ్యక్తం చేశారు. తదుపరి అక్కడి వ్యాపారస్తులతో నేరుగా పరిటాల శ్రీరామ్ మాట్లాడి వారి సమస్యలను కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఇటువంటి పనులకు 30 లక్షలు నిధులు కూడా మంజూరు కావడం మనసులతో చేయించాలి గాని, జెసిబి లతో చేయించడం సరైన పద్ధతి కాదు అని వారు ప్రశ్నించారు. జెసిబి తో పనులు చేయించడం వల్ల భవనాల పునాదులు రోడ్లు కూడా దెబ్బతిన్నాయని వారు తెలిపారు. ఏకంగా వ్యాపారస్తులు రెండు కోట్ల వరకు వ్యాపారాలు నష్టపోయారు కదా? కనీసం ఆలోచన చేయాల్సిన కమిషనర్ కూడా అత్యవసరంగా ఇలాంటి పనులు ఎందుకు చేశారో ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. నోటీసులు ఇవ్వకుండా తవ్వకాలు చేయడం తప్పు కాదా? మున్సిపల్ అధికారు లను ప్రశ్నించారు. అధికారులు కాంట్రాక్టర్లు, వ్యాపారులతో చర్చించి ఎవరికి ఇబ్బంది లేకుండా నష్టం లేకుండా ఇకనుంచి పనులు చేయాలని సూచించారు.

హస్తకళా కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం : విజయవాడలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హస్తకళా కార్పొరేషన్ చైర్మన్‌గా సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణానికి చెందిన జనసేన పార్టీ నాయకులు అరిగెల భాస్కర్ విజయవాడకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మీ హయాంలో హస్తకళ అభివృద్ధికి చేరుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ హస్తకళా కార్పొరేషన్ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు సూచనలు తీసుకొని అభివృద్ధి బాటలో నడుస్తానని తెలిపారు.

వడ్డే ఓబన్న త్యాగాలు మరుపురానివి..

విశాలాంధ్ర-ధర్మవరం : స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న త్యాగాలు మరుపురానివని, అటువంటి గొప్ప మహనీయులను మరవ రాదని నియోజకవర్గ మంత్రి ఇన్‌చార్జి హరీష్ బాబు, టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. పుట్టపర్తి రోడ్ సాయిబాబా గుడి ఆర్చ్ ఎదురుగా, సిరికల్చర్ కార్యాలయ సమీపంలో గల వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు ఆ ముగ్గురు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తదుపరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వలన ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్ రాలేదని తెలిపారు. వడ్డే ఓ బన్న త్యాగాలు అనంతమైనవని, అంతటి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ జీవిత చరిత్రను భావితరాలకు పరిచయం చేయాలనే మహత్తర లక్ష్యంతోనే ఈ విగ్రహ ఆవిష్కరణ జరగడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. ఓబన్న కేవలం ఒక స్వాతంత్ర సమరయోధుడే కాదు.. ప్రజావేత్తగా ప్రజల హక్కుల కోసం పోరాడిన మహా నాయకుడు అని తెలిపారు. బ్రిటిష్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలవడం కోసం వీరోచితంగా పోరాడిన మహనీయుడు అని తెలిపారు. వడ్డెర్లలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉందని వారి హక్కుల సాధనం కోసం వేసే ప్రతి అడుగులో పరిటాల కుటుంబంతో పాటు ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. రాళ్లు కొట్టే వృత్తిలో చాలామంది ప్రమాదవశాత్తు చనిపోతున్నారని అలాంటి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో కులవృత్తుల వారికి పనిముట్లు కూడా ఇచ్చామని గుర్తు చేశారు. విగ్రహ ఏర్పాటుకు కృషిచేసిన ఆర్గనైజరును ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం వడ్డెర సంఘం అధ్యక్షులు దేరంగుల అంజి, గౌరవ అధ్యక్షులు దేరంగుల నారాయణస్వామి, ఉపాధ్యక్షులు బండ్లపల్లి రాజు పల్లెకు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లెల దివాకర్, కో-ఆపరేటర్ దేరంగుల రాజేష్, కార్య నిర్వాహకులు పల్లెపు రమేష్ గోడ్ల వెలగల అంజి, నరేంద్ర, పవన్, శిరారం నారాయణస్వామి, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు అంజినప్ప, వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, వడ్డే సీనా, నారప్ప, పోతుకుంట రాజు, రమణ, రవి, తదితరులు పాల్గొన్నారు

వెన్నుపోటు దినం" ర్యాలీని విజయవంతం చేయండి

ఎమ్మెల్యే కేతిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం : ఈనెల 4వ తేదీన నిర్వహించబడే వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని సంబంధించిన కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డితో పాటు వైసీపీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసిందని ఆరోపించారు. ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదని తెలిపారు. దానిని ప్రశ్నించకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరు అని తెలిపారు. అధికారంలో వచ్చిన తొలిరోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ, ఏడాదిలోనే 99 శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌ది అని తెలిపారు. అలాగే విప్లవాత్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి అందించి చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారని తెలిపారు. ఆనాడే వైయస్ జగన్ ప్రజలను మోసం చేయదానికే ఇటువంటి హామీలు ఇస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువస్తానంటూ మాట్లాడిన చంద్ర బాబు ఇప్పుడు పీ-4 అంటూ కొత్త డ్రామా ఆడుతూ పేదరికాన్ని నిర్మూలించే బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 1995లో సొంత మామనే వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, తరువాత 1999, 2014, 2024లోనూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. గతంతో హామీలను అమలు చేస్తానంటూ అబద్దాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు బరితెగించి, హామీలను అమలు చేయడం కుదరదంటూ అడ్డంగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మిషన్ స్కూల్ డెవలప్‌మెంట్ ప్లాన్ అమలుపై సమీక్ష ..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని పాఠశాలలు అభివృద్ధి ప్రణాళిక విషయంపై సమీక్ష సమావేశమును ఎంపీడీవో సాయి మనోహర్ నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పరిశుభ్రత పెంపొందించడంపై ప్రత్యేక శ్రద్ధను కనపరచాలన్నారు. విద్యార్థులు తమ పిల్లలుగా భావించి, నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు నాంది పలకాలని తెలిపారు. పాఠశాల ఆవరణ ముందు గల కలుపు మొక్కలను తొలగించి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రంగా చేయడంపై హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధను కనపరిస్తే చక్కటి ఆరోగ్యాన్ని పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 12వ తేదీలోపు పూర్తి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు సమిష్టిగా కృషిచేసి పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రాజేశ్వరి దేవి గోపాల్‌నాయక్, మండల పరిధిలోని హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవోలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 03, జూన్ 2025

మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలం

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలో వివిధ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కరించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.శ్రీనివాసులు హాజరైనారు. అనంతరం కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గుంటకల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పాదయాత్ర చేసి తెలుసుకోవడం కోసం మే 26 నుండి జూన్ 1వరకు పట్టణ వ్యాప్తంగా ప్రజా పోరు యాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలీ ప్రజల పైన ఎటువంటి భారాలు మోపమని చెప్పి మోయలేని భారాన్ని మా మీద మోపుతున్నారు అని అన్నారు

ఇప్పటికే ప్రతి సంవత్సరం 15% పెరుగుతూనే ఉంది అది కాదని ఇప్పుడు మరి కొత్తగా 20% పన్ను పెంచుకోవడానికి ఇంటింటికి సర్వే చేయడానికి మున్సిపాలిటీ, సచివాలయం అధికారులు ఇల్ల దగ్గరకు వచ్చి కొలతలు చేస్తున్నారని మా సంపాదనంతా ఇళ్ల పన్నులు కట్టడానికి సరిపోతుందని మండిపడ్డారు. మరి అద్దె ఇళ్లలో ఉన్నవారైతే ఇండ్లు అద్దలు పెంచితే మేము ఎలా కట్టాలి మేము ఎలా బ్రతకాలి మరోపక్క విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగిపోయి రెండువందల బిల్లు వచ్చేది ఇప్పుడు 600 రూపాయలు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పలు కాలనీలో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు బీరప్ప గుడి వెనకాల నాగసముద్రం భావి, హౌసింగ్ బోర్డ్ ,సాయిబాబా గుడి కాలనీ, సిఐటియు కాలనీ, ద్వారకా నగర్ , అలిపిరకాలనీ ,ప్రశాంత్ నగర్, శ్రీనివాస్ నగర్ ,మోదీనాబాద్, నాయి బ్రాహ్మణ కాలనీ, భీమరెడ్డి కాలనీ ,ధోనిముక్కల రోడ్డు ఇంద్రమ్మ కాలనీ ,జగనన్న కాలనీ, వంశరాజుల కాలనీ, సంతోష్ నగర్ ,సిద్ధార్థ నగర్ ,మైనార్టీ కాలనీ ,సాయినాథ్ గౌడ్ కాలనీ, బెస్తా కాలనీ, వివిధ ప్రాంతాల్లో రోడ్లు మురికి కాలువలు లేక వర్షపు నీడని రోడ్ల పైన నిలబడిపోయి గుంతల మయమై వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా ఉందన్నారు. వివిధ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద దశలవారీగా ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యుడు సాకే నాగరాజు, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు జ్యోతి,లక్ష్మి, బాబాయ్, జయమ్మ ,తిమ్మప్ప, శేష అబ్దుల్లా , ఓబులేసు, రామునాయక్ ,జాకీర్ ,సుగుణ ,రవి, రాజు ,మరియు వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

తెలుగు పద్యాలపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్‌లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమంలో భాగంగా పుస్తక పఠనం, తెలుగు పద్యాల పై ప్రత్యేక శ్రద్ధ ఉండాలని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలియజేశారు. ఈ సందర్భంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ యోగ, ఆటల మంచి మెలకువలను తెలుసుకోవాలని తెలియజేశారు. చదువుట, రాయుట,ఇంగ్లీష్ గ్రామర్, విషయాలను విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు.తెలుగు విషయంలో ఉన్నంత తృప్తి ఏ ఒక్క భాషలో కూడా లేదని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకే ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహించామని ఇందులో యోగా, తెలుగు, ఇంగ్లీష్, వ్యాకరణం, గ్రామర్, నాట్యాలు, వివిధ ఆటలు వల్ల చక్కటి ఆరోగ్యము, శరీర దృఢత్వం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. తదుపరి యోగ వ్యాయామం కూడా చేయించడం జరిగిందన్నారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయి అంతేకాకుండా మా గ్రంథాలయంలో ఉచిత సభ్యత్వములు కూడా నిర్వహిస్తున్నామని కేవలం ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చినచో, రుసుమును దాతల ద్వారా సేకరించడం జరుగుతుందని ఇటువంటి అవకాశాన్ని కూడా పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నార్పల: మండల పరిధిలోనితుంపెర గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉన్నదని ఎస్సీ కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడంతో నీటి ఎద్దడి ని నివారించేందుకు చర్యలు తీసుకొని సమస్య పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్థానికులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు కొత్తగా బోరు వేయించి విద్యుత్ మోటర్ ఏర్పాటు చేసి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయించి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిష్కరించారు. కాలనీ వాసులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

4న వెన్ను పోటు పోస్టర్ విడుదల

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వెన్నుపోటుదినం పోస్టర్‌ను విడుదల చేసిన యాడికి వైసిపి మండల కన్వీనర్ సంజీవ రాయుడు రాయలచెరువు వైసిపి సమన్వయకర్త తలారి నాగేష్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 4న వెన్నుపోటు దినంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమములో పార్టీ నాయకులు,కార్యకర్తలు ,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టోర్ డీలర్ జే, రషీద్, మౌలా హనుమంతు రెడ్డి, ఎం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

విరిగిపడిన విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోనేహాళ్ క్రాస్ సమీపంలో ఓ ప్రైవేట్ పాఠశాల పక్కన పొలంలో విద్యుత్ స్తంభం ఒక్కసారిగా విరిగి పడిపోవడంతో ప్రమాదం త్రుటిలో తప్పింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా సోమవారం సాయంత్రం కిందకు పడి పోయింది. స్తంభానికి ఉన్న వైర్లు రోడ్డుపై పడ్డాయి. దీంతో వాహనాదారులు, భయాందోళనకు గురయ్యారు. నిత్యం ప్రజలు ప్రయాణించే రోడ్డు పక్కన స్తంభం పడిపోయి రోడ్డుపై వైర్లు పడడంతో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు-హడలిపోయారు. ట్రాన్స్ఫర్మర్ ఉన్న స్తంభం పడిపోయిందని దీంతో ఏలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. వైర్లు తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

నూతన ఎంపీడీవోగా విజయసింహ రెడ్డి

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్ మండలా నికి నూతన ఎంపీడీఓగా శ్రీ విజయ సింహ రెడ్డి ఈరోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. భారతీయ జనతా పార్టీ కణేకల్ మండల నాయ కులు ఎంపీడీఓని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నేతలు ఆయనకు పూలహారం వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విజయసింహ రెడ్డి మాట్లాడుతూ, మండల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో సమన్వయం కొనసాగిస్తూ పారదర్శక పాలనకు కృషి చేస్తానని తెలిపారు. మండల అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లలకు ఆధార్ చేయించండి

విశాలాంధ్ర - ఆగళి : మండలంలోని అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు ఆధార్ ను చేయించాలని సీడీపీఓ నాగమల్లేశ్వరి సూచించారు. మండలకేంద్రంలో సోమవారం మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు సెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సీడీపీఓ నాగమల్లేశ్వరి హాజరైనారు. ఈసందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ పిల్లలు ఎదుగుదల ఆధార్ గురించి ఓషన్ ట్రాకర్లో తర్వాత బాల సంజీవిని యాప్ లో అన్నింటిని పొందుపరచాలని సూచించారు. అలాగే టి హెచ్ ఆర్ ఇచ్చే వాళ్లకు ఫేస్ యాప్ ద్వారా అన్ని 100శాతం నమోదు చేయాలని అంగన్వాడి సెంటర్ ఉదయం 9 నుంచి సాయంత్రం 4వరకు తెరచి ఉండాలని అందరూ పిల్లలకు ప్రీస్కూల్ బాగా జరపాలని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం తో పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని అంగన్వాడి సెంటర్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీడీపీఓ తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని భాగ్యనగర్ సూపర్ మార్కెట్ నుంచి ఇంద్ర నగర్ కు వెళ్లే రహదారికి సోమవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ సీనియర్ నాయకులు ప్యారం కేశవనంద, వార్డు సభ్యులు రామాంజనేయులు, నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో రూ, 2.50 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెంగల వీరేష్, గోపి, నాగరాజు, రవి, రాజు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర యోగ అవగాహన

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: యోగ ప్రోటోకాల్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి సోమవారం ఉదయం 6గంటలకు యోగాంధ్ర యోగ ప్రోటోకాల్‌లో భాగంగా యోగా పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి పద్మశ్రీ అధ్యక్షత వహించి యోగ యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. ముఖ్య అతిథులు డాక్టర్ బి జెస్సీ మేడం సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డ్, ఎస్కే యూనివర్సిటీ వారు వివిధ రకాలైన యోగాలను గురించి ప్రస్తుత సమాజానికి యోగ యొక్క ఆవశ్యకతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల వ్యాయామ విద్య శాఖ వారు నిర్వహించడమైనది .యోగ ప్రోటోకాల్ విధానాన్ని వివేకానంద యోగ కేంద్రం శిక్షకులు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఏ శ్రీరామ్, ఇతర అధ్యాపకులు కేశవులు , జితేంద్ర ,శివ శంకర్, జయ రామప్ప, భాస్కర్, శ్రీనివాసులు క్రీడాకారులు హాజరయ్యారు.

ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-నార్పల: జూన్ 4న నార్పల లో 'వెన్నుపోటు దినం' ర్యాలీను విజయవంతం చేయండి సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త శైలజనాథ్, సత్యనారాయణరెడ్డి. నార్పల,మండల కేంద్రమైన నార్పల జూన్ 4న బుధవారం జరిగే వెన్నుపోటు దినోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త శైలజనాథ్ వైసీపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు అనంతరం ర్యాలీ కి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు మండల కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమ్యూనిటీ సమావేశ భవనంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ కానరావడం లేదని. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని చంద్రబాబు వెన్నుపోటుతోపాటు అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారారు అని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు తొలి సంతకాలకు వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. చంద్రబాబు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని.హామీలు ఇవ్వడం, మాట తప్పడం అలవాటుగా మారిందని. గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్ళు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని . 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామన్న హామీని కూడా అమలు చేయలేదన్నారు వ్యవస్థలను అడ్డుపెట్టుకుని అరాచకాలుచేస్తున్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేదల కోసం ఆలోచించే పార్టీ వైఎస్ఆర్‌సీపీ అని భయపెడితే భయపడేవారు వైసిపి కార్యకర్తలు కాదని ధైర్యానికి బ్రాండ్ అంబాసిడర్ మన అధినేత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కష్ట కాలంలో అందరూ కలిసి కట్టుగా పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, నార్పల సత్య నారాయరెడ్డి జెడ్పీటీసీ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరరావు, ఎంపీటీసీలు శంకర్, గూగూడు రాజారెడ్డి, పప్పూరు పద్మాకర్ రెడ్డి, , బండ్లపల్లి ప్రతాపరెడ్డి, బొందలవాడ రంగయ్య, ఉప సర్పంచ్ గవ్వల శ్రీరాములు, మన్నల శివయ్య, నాగలింగరెడ్డి,శింగనమల ప్రసాద్, గుంజెపల్లి సర్పంచ్ రాంభూపాల్ రెడ్డి, సిద్దిలచర్ల సర్పంచ్ రామాంజనేయులు, గంగనపల్లి సర్పంచ్ కుల్లాయి రెడ్డి, మాజీ సర్పంచ్ ఖాదర్ వలీ ఖాన్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్ భాష, మాజీ కో ఆప్షన్ సభ్యులు దాడి తోట భాష, సర్వర్, సుల్తాన్ పేట పెద్దిరెడ్డి, మన్నిల శివయ్య, వెంకట రామిరెడ్డి, చిలమకూరి గోపాల్, పల్లె భాస్కర్ రెడ్డి బలనాగి బయ్యన్న, దుగుమర్రి నారాయణరెడ్డి, గూగుడు శివశంకర్ రెడ్డి, టైలర్ భాష, కురవరామకృష్ణ, రామాంజనేయులు గంగన పల్లి రమణయ్య, నడిమి దొడ్డి లక్ష్మిరెడ్డి, తుంపెర పక్కిరెడ్డి రంగాపురం పాపయ్య, గుత్తి గోపాలరెడ్డి, భాస్కర్ నాయుడు, మంగ పట్నం శివారెడ్డి కుల్లయస్వామి, శివశంకర్, బారిక నరసింహులు, నరేందర్ రెడ్డి మొదిన్,రఫీ యువ నాయకులు గవ్వల సాయి కృష్ణ, సోహేల్, నౌషాద్, దాదా పీర్, ఇంతియాజ్, గవ్వల ప్రవీణ్ హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల నిగ్గు తేల్చాలి

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు సంవత్సరాలుగా వాయిదా పడుతూ వస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ 30 శాతం కోటకు గాను డీఎస్సీకి 103 పోస్టులు కేటాయించి పదోన్నతులు కల్పించాల్సి ఉండగా కేవలం 19 ఖాళీలు మాత్రమే ఉన్నాయి అనడాన్ని నిరసిస్తూ అనంతపురంలోని శారద నగరపాలిక బాలికల ఉన్నత పాఠశాలలో ధర్నా శిబిరం నందు నల్ల బ్యాడ్జీలతో మోకాళ్లపై కూర్చొని ధర్నా కార్యక్రమం చేపట్టారు. 2023లో 2500 రూపాయల గౌరవ వేతనంతో మూడు నెలలు పని చేసినవి తాత్కాలిక పదోన్నతులకు ఇచ్చిన ఖాళీలు 230 ని తేల్చాలని నినాదాలు చేశారు.

ఉపాధ్యాయులు చేస్తున్న ధర్నాకు వైయస్సార్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీధర్ గౌడ్ ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కే ముత్యాలప్ప, పిఆర్‌టియు నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ నాయక్, పిఈటిపిడి అసోసియేషన్ నాయకులు నరసింహారెడ్డి, కేశవ మూర్తి అక్కులప్ప, ఆప్టా జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, శంకరమూర్తి పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యుడు, జయపాల్ నాయుడు, నాగభూషణ జయరాం నాయక్, సురేష్, డేనియల్, విజయశ్రీ, ధనలక్ష్మి, లక్ష్మీదేవి, నరసింహులు, శివ ప్రసాద్, శేషగిరి, పీ.జీ లక్ష్మీనారాయణ, వన్నా రెడ్డి,బాబ్జి నాయక్,ఓబిరెడ్డి, ఆరూడప్ప, కేశవరెడ్డి, సూర్యనారాయణ, సుధాకర్, భాగ్యరాజ్, మల్లికార్జున, గంగాధర్, జిలాన్ ఖాన్, రామాంజనేయులు, మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.

బహుగ్రంథ రచయిత రమేష్ నారాయణ

విశాలాంధ్ర-అనంతపురం: విభిన్న అంశాలపై ప్రతిభావంతమైన రచనలు చేసిన విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ బహు గ్రంథ రచయిత అని అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రశంసించారు. విద్యావేత్త, రచయిత, అనువాదకులు, సామాజికవేత్తగా ఆయన బహుముఖ సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. మహమ్మద్ ప్రవక్త జీవితం గురించి డా. రమేష్ నారాయణ రచించిన పుస్తకాన్ని సోమవారం రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె ఎం షకీల్ షఫీతో కలిసి దగ్గుపాటి ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన కీర్తి గడించారని పేర్కొన్నారు. విద్య, సాహిత్య, సామాజిక, సాంస్కృతిక, చారిత్రక రంగాలపై రమేష్

నారాయణకు లోతైన అవగాహన ఉందన్నారు. 75 సంవత్సరాల వయసులో కూడా నిత్య చైతన్యశీలిగా సామాజిక బాధ్యతను నెరవేరుస్తుండటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, మాతృభాషా గిడుగు పురస్కారం, ఏపీ సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారని వివరించారు. జంతు శాస్త్రంలో పరిశోధన చేసి, శ్రీ సాయిబాబా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా సుదీర్ఘ సేవలందించారని గుర్తు చేశారు. వైజ్ఞానిక సామాజిక శాస్త్రాలు, సాహిత్య విమర్శ గ్రంథాలు, తాత్విక గ్రంథాలు, జానపద వాఙ్మయం, ఆధునిక తెలుగు కావ్యాల అనువాదం, అనేక ఆంగ్ల అనువాదాలు, పాపులర్ సైన్స్ వ్యాసాలు, ఆకాశవాణి ప్రసంగాలు, అనంత జానపద గేయాల ఆంగ్లం వాదం వంటి రచనలు రమేష్ నారాయణ ప్రతిభకు నిదర్శనమన్నారు. పలు సాహిత్య సాంస్కృతిక సామాజిక చారిత్రక సంస్థలతో సుదీర్ఘ అనుబంధం కలిగిన రమేష్ నారాయణ శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ మాజీ సభ్యులు కె ఎం సఫీవుల్లా, పలువురు ముతవల్లిలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేసిన మోసాలు వెన్నుపోటు దినం

విశాలాంధ్ర-పామిడి: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గద్దెనెక్కి ఏడాది అవతరణ సందర్భంగా సార్వత్రిక ఎన్నికలలో ఆయన ఇచ్చిన హామీలతో ప్రజలకు చేసిన మోసాలకు నిరసనగా వైయస్సార్ పార్టీ 4వ, తేదీన తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పెమ్మక.చెన్నకేశవరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు వందలాది హామీలను గుప్పించి గద్దెనెక్కిన తర్వాత వాటిని తుంగలో తొక్కాడని, ఆయన మోసం వెన్నుపోటు పాలనకు నిదర్శనం అన్నారు సూపర్ సిక్స్ హామీలు సుడిగాలిలో కలసిపోయాయన్నారు. ఎందుకు నిరసనగా జూన్ 4 బుధవారం వైసిపి చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని దిగ్విజయముగా జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. పార్టీ మండల కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి నారాయణరెడ్డి రామకృష్ణారెడ్డి ఆర్ సి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌పై అవగాహన

విశాలాంధ్ర-యాడికి: యాడికి, రాయలచెరువు రైతు సేవా కేంద్రాలలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం పై సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ సుధీర్, డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ ఖరీఫ్ కోసం వేచి ఉన్న రైతులకు సాగులో మెలకువలపై అవగాహన కల్పించారు. గ్రామాలలోని ప్రతి రైతు కూడా మట్టి పరీక్షలు చేయించుకొని నేల ఆరోగ్య పత్రాలలో సూచించిన విధంగా ఎరువులను వాడినట్లయితే ఖర్చు భారం, పర్యావరణాన్ని కాపాడినట్లు అవుతుందని తెలియజేశారు. ఎరువులకు బదులుగా పచ్చిరొట్ట ఎరువులను వాడినట్లయితే భూసారం పెరుగుతుందని తెలిపారు. గ్రూప్ విధానం ద్వారా డ్రోన్ 80 శాతం రాయితీ ద్వారా అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ కె వి ఎస్ సుధీర్, ఏ ఆర్ ఎస్ రేకులకుంట శాస్త్రవేత్త, డాక్టర్ కిషోర్ శాస్త్రవేత్త,కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి, జహీరున్ వ్యవసాయ విస్తరణ అధికారి, అధికారులు రైతులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ మోసాల వెన్నుపోటు దినం

విశాలాంధ్ర-కణేకల్లు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గద్దెనెక్కి ఏడాది అవతరణ సందర్భంగా సార్వత్రిక ఎన్నికలలో ఆయన ఇచ్చిన హామీలతో ప్రజలకు చేసిన మోసాలకు నిరసనగా వైయస్సార్ పార్టీ 4వ, తేదీన తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు వందలాది హామీలను గుప్పించి గద్దెనెక్కిన తర్వాత వాటిని తుంగలో తొక్కాడని, ఆయన మోసం వెన్నుపోటు పాలనకు నిదర్శనం అన్నారు సూపర్ సిక్స్ హామీలు సుడిగాలిలో కలసిపోయాయన్నారు. ఇందుకు నిరసనగా జూన్ 4బుధవారం వైసిపి చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని దిగ్విజయముగా జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి, మారంపల్లి మారెన్న, ఆలూరు చిక్కన్న, కల్వకుర్తి ఉషారాణిలు పాల్గొన్నారు.

టీబీ డ్యాంకు 20,025 క్యూసెక్కుల ఇన్ఫ్లో

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జిల్లా ప్రజలకు హెచ్చెల్సీ (ఎగువ) కాలువ ద్వారా తాగు, సాగు నీరందించే కర్ణాటకలోని హొస్పేట్ వద్ద నిర్మించిన తుంగభద్ర జలాశయంకు సోమవారం 20,025 క్యూసెక్కుల ఇన్ఫ్లో కొనసాగుతోంది. కొద్ది రోజులుగా డ్యాం ఎగువ భాగంలోని శివమొగ్గ, ఆగుంబే, తీర్థనహళ్లి, వరనాడు తదితర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో డ్యాంకు ఇన్ఫో మొదలైన సంగతి తెలిసిందే. దీంతో గత మూడు రోజులుగా ఇన్ఫ్లో క్రమంగా పెరుగుతూ వరద నీరు డ్యాంలోకి వచ్చి చేరుతోంది. మే నెల మొదటి వారంలో ఇన్ఫ్లో జీరోగా ఉండగా నేడు 20,025 క్యూసెక్కులుగా నమోదైంది. అప్పట్లో 236 క్యూసెక్కులుంది. ప్రసుత్తం తుంగభద్ర జలాశయంలో నీటి నిల్వ 1633 అడుగులకు గాను 1597.84 అడుగులకు చేరుకుంది. మొత్తం నీటి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా ప్రసుతతం 18.860 టీఎంసీల నీరు నిల్వ ఉంది. డ్యాం ఎగువ భాగాల్లో వర్షాలు కురుస్తుండడంతో ఇన్ఫ్లో మరింత పేరిగే అవకాశం ఉన్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. గతేడాది ఇదే సమయానికి 1577.47 అడుగుల వద్ద 3.360 టీఎంసీల నీరు నిల్వతో 411 క్యూసెక్కుల ఇన్ఫ్లో ఉండేదని బోర్డు అధికారులు తెలిపారు.

వెన్నుపోటు దినం పోస్టర్ల విడుదల

విశాలాంధ్ర-లేపాక్షి : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న కనీసం ప్రజలకు ఇచ్చిన ఒక ఆమెను కూడా నెరవేర్చకుండా సూపర్ సిక్స్ కాదు దూప్ సిక్స్‌గా మార్చారని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మహమ్మద్‌ని సార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం లేపాక్షిలో వెన్నుపోటు దినం పోస్టర్లను వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ అంజినరెడ్డి కో ఆప్షన్ భషీర్, వైస్ కన్వీనర్ రవీంద్ర రెడ్డి, కోశాధికారి మాధవ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరస,భాస్కర్ రెడ్డి, వైస్ సర్పంచ్ వెంకటేష్ తిప్పన్న రామాంజనేయులు అన్సార్ నాయకులు లోకనాథ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,వెంకటాపురం మూర్తి, గలిబి పల్లి అంజనప్ప, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బిజెపి మండలాధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-రొళ్ల: భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో సత్యసాయి జిల్లా అధ్యక్షులు శేఖర్ స్వామి ఆదేశాలతో ప్రధాన కార్యదర్శి బదాబాగ్ని అమర్ ప్రోత్సాహంతో సోమవారం స్థానిక శ్రీ రామాలయం నందు జరిగిన మండల అధ్యక్షుని ఎన్నిక సమావేశంలో మండలంలోని బూత్ సభ్యులు,క్రియాశీల సభ్యులు కలిసి 2వ సారి.బిజెపి పార్టీ మండల అధ్యక్షునిగా బద్రి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మండల సీనియర్ నాయకులు ముద్దరాజు, పట్టాభిరాం డాక్టర్. నాగేంద్ర బాబు పరమేష్,శ్రీనాథ్,రఘు చంద్రశేఖర్ అశ్వార్థనారాయణ గోవిందరాజులు, పద్మావతి,రామాంజినమ్మ పాల్గొన్నారు..

ఎఫ్‌సి షాపును తనిఖీ చేసిన తహశీల్దార్

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి పంచాయతీ పరిధిలోని 14వ ఎఫ్ సి షాప్ ను సోమవారం సాయంత్రం అకస్మాత్తుగా తాసిల్దార్ సౌజన్య లక్ష్మి తన సిబ్బందితో తనిఖీ నిర్వహించారు. దుకాణంలోని సరుకులతో పాటు బియ్యం పరిశీలించి లబ్ధిదారుల వివరాలను ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రేషన్ పంపిణీలో బాధ్యతగా వ్యవహరించి లబ్ధిదారులకు సరైన సమయంలో సరుకులు అందించాలన్నారు. అంతే కాకుండా ఎప్పటికప్పుడు దుకాణంలో ఉన్న సరుకుల వివరాలను పట్టికలో రాసి ఎవరికైనా సమాచారం అందేటట్టు ఉండాలి సర్వర్ సమస్యపై టెక్నీషియన్ తో మాట్లాడి మండల వ్యాప్తంగా ఉన్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించి ఇలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు ఆమె వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీల వీఆర్వో రాజేష్ ఉన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

విశాలాంధ్ర -హిందూపురం : పట్టణంలో హస్నాబాద్ వార్డును, మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ.రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసులు, వీరయ్య పర్యటనలో భాగంగా రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలు సుకొని, వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డు లో వీధి వీధి తిరుగుచున్నామని, చాలా చోట్ల కాలువల పైన అక్రమ కట్టడాల ఉండడం వలన, కాలువలోని నీరు అక్కడిక్కడే నిలిచిపోయి, కాలువ నీరు రోడ్లపైకి రావడం వలన ప్రజలందరూ అనారోగ్యానికి గురవుతున్నారని, అందువలన అక్రమ కట్టడాలను తొలగిస్తే, కాలువలోని సిల్ట్ ను తొలగించడానికి వీలుగా ఉంటుందని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆసిఫ్, టీడీపీ నాయకులు జహార్, వలి, ముబారక్, కో ఆప్షన్ మెంబర్ రహమత్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఏ.సి.పి. చంద్రమ్మ, ఏ.ఈ. జనార్ధన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

షాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభం

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని మడకశిర రోడ్ శ్రీ లక్ష్మి ప్యాలెస్ సమీపంలో శాన్వి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సోమవారం సిద్దర బెట్ట వీరభద్ర స్వామి ప్రారంభించారు. ఉదయమే విఘ్నేశ్వర,లక్ష్మి,సరస్వతి చిత్రపటాలకు వేద మంత్రాలతో పూజలు నిర్వహించి పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కరెస్పాండంట్,డైరెక్టర్ చిత్తయ్య మాట్లాడుతూ మారు మూల గ్రామీణ ప్రాంతంలో అత్యాధునిక టెక్నాలజీతో నాణ్యమైన విద్య ను అతి తక్కువ ఫీజుతో నే అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి మడకశిర మార్కెట్ యార్డ్ చెర్మన్ బి.యస్ గురుమూర్తి,మండల టిడిపి కన్వీనర్ దాసిరెడ్డి కుంచిటిగా ఒక్కలిగ కన్వినర్ వి.యం పాండురంగప్ప టి.ఎస్.టి.యు.సి జిల్లా ఉపాధ్యక్షులు బ్యాడగేరి మూర్తి,వైస్ సర్పంచ్ ఎల్.కె పల్లి రాజు,బిజెపి సీనియర్ నాయకులు ముద్దరాజు డాక్టర్ నాగేంద్రబాబు తెదేపా మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న,కో ఆర్డినేటర్ రామకృష్ణ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,తదితరులు పాల్గొని గ్రామీణ ప్రాంతంలో మంచి పాఠశాల ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగరాజు,హెడ్మాస్టర్ మహేష్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.